LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.nellore.com

# జమీన్‌రైతు

Celebrate Happy Dasara
PETER ENGLAND SHIRTS
Crocodile® International SHIRTS --- T-SHIRTS
Byford LONDON • NEW YORK T-SHIRTS
SAN FRISCO TROUSERS
Now in your jeans park A HOUSE OF READYMADES FOR GENTS & BOYS
Phone: 330944

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు సంపుటి : 70 సంచిక : 43 15.10.1999 శుక్రవారం 12 పేజీలు విడిప్రతి: రూ.2.00లు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# బాబు మాటే శాసనం - నియంతృత్వానికది మార్గం!

రాష్ట్ర శాసన సభలో తెలుగుదేశం పార్టీకి స్వంతంగా సంపూర్ణ మెజారిటీ లభించడం; పార్లమెంట్‌లో బిజెపి తర్వాత అతిపెద్ద పాలక పక్షంగా అవతరించడంతో

## మూగబోయిన సీనియర్ల గొంతుక

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠ అమాంతం పెరిగిపోయింది. 29మంది ఎమ్పీలను ఢిల్లీకి పంపించడంతో రాజకీయవేత్తలు, పార్టీలు, దౌత్యాధికారులు, పారిశ్రామికవేత్తలు, సీనియర్ అధికారులు ఆయన్ను అభినందనలతో ముంచెత్తున్నారు. చాదు. అంతర్జాతీయ పత్రికలన్నీ ఆయన్ను ఆకాశానికెత్తేస్తున్నాయి. బిజెపితో ఎన్నికల పొత్తు పెట్టుకోవడం వల్లే తెలుగుదేశం పార్టీకి అధికారం పునః ప్రాప్తించిందన్న వాదనను ఎవరూ పట్టించుకోవడం లేదు. చంద్రబాబు నాయుడు వ్యక్తిగత ఛరిస్మా, ఆయన పనితీరు వల్లనే ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఓటు వేశారన్న అభిప్రాయం సర్వత్రా వ్యాపిస్తున్నది.

ప్రధానమంత్రి పదవి ప్రమాణ స్వీకారోత్సవానికి ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబు అభినందనలతో ఉక్కిరి బిక్కిరై పోయారు. తన ప్రతిష్ఠ పెరిగేందుకు గత నాలుగేళ్లుగా ఆయన ఒక పథకం ప్రకారం నిర్వహించిన ప్రచారోద్యమం ఇప్పుడు ఫలితాల నిచ్చింది. నిజానికి అధికారంలో వుండే పార్టీ ఎన్నికలలో గెల్చి రెండవసారి గద్దెనెక్కడం విచిత్రమైన విషయమేమీ కాదు. 1998 అసెంబ్లీ ఎన్నికలలో మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి దిగ్విజయసింగ్ తన పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చాడు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వుండి; రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక పవనాలు వీచినా; స్వంత పార్టీలోని అర్జునసింగ్, మాధవరావు సింధియా, విసి శుక్లా వంటివారు సహాయ నిరాకరణ పాటించినా రెండవసారి ప్రభుత్వ ఏర్పాటుకు స్వంతంగా మెజారిటీ సాధించాడు. దిగ్విజయసింగ్ తెలుగుదేశం పార్టీకి బిజెపి పొత్తు వున్నట్లు, ఆయనకు ఏ ఇతర పార్టీ మద్దతు లేదు. పశ్చిమ బెంగాల్‌లో జ్యోతిబసు ఇప్పటికి నాలుగుసార్లు తన పార్టీని అధికారం వైపు నడిపించారు. తమిళనాడులో ద్రవిడ పార్టీలు మూడు దశాబ్దాల నుంచి అధికారాన్ని తమ స్వంత ఆస్తిగా అనుభవిస్తున్నాయి. కేరళలో లెఫ్ట్‌ఫ్రంట్, త్రిపురలో సిపిఎం, కాశ్మీర్‌లో షేక్ అబ్దుల్లా ఎన్నోసార్లు తమ పార్టీలను గెలిపించుకున్నారు. కర్నాటకలో రామకృష్ణహెగ్డే రెండుసార్లు వరుసగా ముఖ్యమంత్రి అయ్యారు. మహారాష్ట్రలో శరద్‌పవార్ చరిత్ర తెలిసిందే. వీరెవరికీ రాని గుర్తింపు చంద్రబాబు ఒక్కడికి రావడం - ఆయన ప్రచారశైలి ఫలితం!

అట్లని చంద్రబాబు సాధించిన విజయం తేలికగా తీసుకోదగింది కాదు. తనకంటూ ఒక రాజకీయ గుర్తింపు లేకుండా అధికారంలోకి వచ్చిన వారాయన. పదవిపై వినలేని మమకారంతో ప్రభుత్వ ఖజానాను గాలికి పోయే పేలపిండి చందంగా పరిగణించి తన ప్రతిష్ఠ పెంచుకున్నారు. పందలు, వేల కోట్ల రూపాయలు హారతి కర్పూరం వలె దగ్ధం చేసి సైకిళ్లు, పాలక్యాన్లు, క్రికెట్ కిట్లు పంచి పెట్టారు. బయట ప్రపంచానికి మాత్రం అభివృద్ధి

## హడలిపోతున్న ఐఎఎస్‌లు బెదురు చూపుల్లో ఎమ్మెల్యేలు

కార్యక్రమాలతో ప్రజలను ఆకట్టుకొని అధికారంలోకి వచ్చినట్లు భ్రమ కల్పించారు. చంద్రబాబు రాజకీయ చాణక్యం ముందు అలనాటి చాణక్యుడు సైతం దిగదుడుపే!

అయితే [illegible] ఈ [illegible] [illegible] - తెలుగుదేశం పార్టీలోని తలపండిన నేతల [illegible] విజయ గర్వంతో [illegible] ఆయన ముందు ముందు ఎట్లా ప్రవర్తించబోతాడన్న దిగులు ప్రతి ఒక్కరిలో వ్యక్తమౌతున్నది. పార్టీ గెలుపుకు తానొక్కడు తప్ప మరెవ్వరూ కారణం కాదనే అహంభావం ఆయన మాటల్లో ప్రతిధ్వనిస్తున్నది. సమీక్షా సమావేశాలలో, వ్యక్తిగత సంభాషణాలలో ఆ విషయం పదే పదే చెప్తున్నారు. సీనియర్ మంత్రులను సైతం దులపరించి పారేస్తున్నారు. తొలివిడత మంత్రివర్గం సైతం ఈ ధోరణిని ప్రతిబింబింప జేస్తున్నది. కోటగిరి విద్యాధరరావు, తుమ్మల నాగేశ్వరరావు, కోడెల శివప్రసాద్ వంటి సీనియర్లకు సున్నాచుట్టాడు. అడిగితే

తరువాయి 7వ పేజీలో

## 'దేశం'లో దరహాసం - కాంగ్రెస్‌లో నైరాశ్యం

తెలుగుదేశంలో విజయదరహాసం ఎల్లెడలా ప్రతిధ్వనిస్తుంటే - కాంగ్రెస్ పార్టీలో నైరాశ్యం తాండవిస్తున్నది. ఇటు గాంధీ భవన్‌లోనాని, అటు కాంగ్రెస్‌నేతల ఇళ్లలో కాని 91 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్న సంబరం కాగడా పెట్టి వెతికినా కన్పించడం లేదు. ముఖాన నవ్వు మాస్కు తగిలించుకోవడం తప్ప, మనఃస్ఫూర్తిగా నవ్వే వారే లేరు. చిన్న చిన్న పొరపాట్లతో చేతికి వచ్చిన అధికారం చేజార్చుకున్నామన్న దిగులు; ఐదేళ్లపాటు చంద్రబాబు దాడులు తట్టుకొని రాజకీయ మనుగడ నిలబెట్టుకోవడం ఎట్లా అన్న ఆవేదన తాండవిస్తున్నాయి.

అయితే ఏ కాంగ్రెస్ వాది కూడా పిసిసి అధ్యక్షుడు డాక్టర్ వైఎస్. రాజశేఖర రెడ్డిని ఓటమికి బాధ్యుడ్ని చేయడం లేదు. టిక్కెట్ల ఎంపిక నుంచి ఫలితాల ప్రకటన వరకు కాంగ్రెస్ బరువునంతటినీ తానొక్కడే మోసినప్పటికీ - ఆయన పట్ల సానుభూతి తప్ప, అసంతృప్తి వ్యక్తం కావడం లేదు. అందుకు కారణం ఆయన కృషిలో లోపం లేకపోవడమే! ఇటీవలి కాలంలో ఏ పిసిసి అధ్యక్షుడు ఆయన వలె శ్రమ పడలేదనడం నిజం. తన యావత్ శక్తిని ధారపోసి పనిచేశాడు రాజశేఖరరెడ్డి. ఫలితం అనుకూలం కాకపోవడం కేవలం దురదృష్టమే. వ్యక్తిగతంగా కూడా రాజశేఖరరెడ్డికి ఇది పెద్ద ఆశాభంగం. రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి ఆయనకు ఎప్పుడూ అందని ద్రాక్షవలె మారిపోతున్నది. ఈసారి ఏ ఆటంకమూ ఎదురు కాదని ధైర్యంగా వుంటే పార్టీయే ఓడిపోయింది. తిరిగి నాటు వంటి అవకాశం ఆయనకు లభిస్తుందా అన్నది సందేహమే.

సిఎల్‌పి నాయకత్వ బాధ్యత అప్పచెప్పి ఆయనపై మరింత బరువు మోపింది కాంగ్రెస్ పార్టీ. అంటే రానున్న ఐదేళ్లపాటూ చంద్రబాబుతో ముఖాముఖి పోరాటం చేయవలసి వుంటుందన్న మాట.

ఈ పరిస్థితులలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎదుర్కోవలసి రావడం కాంగ్రెస్‌లోని ప్రతి ఒక్కరినీ ఆందోళనకు గురి చేస్తున్నది. ఇనుము వేడిగా వున్నప్పుడే సమ్మెట దెబ్బ కొట్టాలన్న సూత్రం తెలిసిన

తరువాయి 7వ పేజీలో



అందరికీ ఇదే మా ఆహ్వానం

నలభై సంవత్సరములుగా సింహపురీయుల ఆదరాభిమానాలు పొందిన సంస్థ.

అందమైన ఆభరణాలతో నెల్లూరుకే ఓ ఆభరణంగా రమణీయ బృందావనంగా మహిళాలోకానికి గర్వకారణంగా రూపుదిద్దుకొన్నది.

KJ KRISHNA JEWELLERY

(CENTRALLY AIR-CONDITIONED)

CHINNA BAZAAR, NELLORE - 1. ☎ 327531, 324680.

20-10-99 తేది మా నూతన షోరూం ప్రారంభ సందర్భముగా ప్రతి కొనుగోలుపై ప్రత్యేక బహుమతి కలదు.

- యం. రఘురాం

JMM ADS. Ph : 330453

# నెల్లూరు ముచ్చట్లు

## దటీజ్ చంద్రబాబు!

నెల్లూరు కొత్త ఎమ్మెల్యే తాళ్ల రాజే శ్వరమ్మ తన రాజకీయ జీవిత ప్రదాత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృత జ్ఞతలు చెప్పుకునేందుకు పతిసమేతంగా కలి సిందట. ముఖ్యమంత్రి ఆమెకు షరా మామూ లుగానే ప్రజలకు సన్నిహితంగా ఉండమని చెప్పి, తోడు వచ్చింది ఎవరని ఆరా తీశాడట. ఆయన తన భర్త ప్రకాశరావని చెప్పడంతో, ఇంకెప్పుడూ ఆమెకు తోడుగా నీడగా ఉండ క్కర్లేదు. నీ పని నువ్వు చూసుకో ఆమె రాజకీయాల్లో వేలు పెట్టవద్దు అని ఉచిత సలహా యిచ్చాడట. రాజేశ్వరమ్మను అడ్డం పెట్టుకొని చంద్రబాబును కలిసిన జిల్లా ఎమ్మెల్యేలతో ఒక్క మాట కూడా మాట్లాడ కుండా నమస్కారం పెట్టి ఇక దయచేయ డంటూ సాగనంపాడట. రాజేశ్వరమ్మ గెలుపుకు తమను కూడా అభినందిస్తా రేమోననుకున్న ఎమ్మెల్యేలకు పాపం నిరాశే ఎదురయ్యింది. దటీజ్, చంద్రబాబు!

## మున్సిపల్ భామకు వివేకా "తలాక్"

మున్సిపాలిటీ నుంచి అసెంబ్లీకి ఎగబాకిన ఆనం వివేకానందరెడ్డి ఈనెల 23న నెల్లూరు మున్సిపల్ ఛైర్మన్ పదవికి రాజీనామా చేయబోతున్నట్లు ప్రకటించారు. ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన రోజు మాదిరిగానే, రాజీనామా చేసే రోజున కూడా కాలి నడకన మున్సిపల్ కార్యాలయానికి పోయి రాజీనామా చేస్తారట. స్థానిక సంస్థల నిబంధనల ప్రకారం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన 16 రోజులలోగా జంట పదవుల్లో ఒకదాన్ని వదులుకోవలసి వుంది. ఎమ్మెల్యేగా ఆయన ఇంకా ప్రమాణ స్వీకారం చేయలేదు కాబట్టి ఇంకా సమయం ఉన్నా, ఎందుకనో 23నే ఛైర్మన్ పదవి నుంచి వైదొలగుతున్నారు. మున్సిపల్ మురికి కాంత తో నిత్యనీటుగాడు, వివేకానందరెడ్డి నాలుగు న్నరేళ్ల కాపురం మొత్తం మీద సాఫీగానే సాగిపోయింది. కాకపోతే, అంతకంటే అంద మైన అసెంబ్లీ కన్య వరించింది కాబట్టి మున్సిపల్ భామకు 'తలాక్ చెప్పేస్తున్నాడు. ఛైర్మన్‌గా పదవి చేపట్టిన రోజుల్లో కొంత మంది కౌన్సిలర్లలో అలకలు, అసంతృప్తులు, మెటికలు విరిచిన వారందరినీ మచ్చిక చేసుకున్నాడు. మాటలతో కొందరిని బురిడీ కొట్టించి బుట్టలో వేసుకున్నాడు. అన్నింటినీ భరించి అందరితో సర్దుక పోయాడు. నాలుగున్నరేళ్ల పదవీకాలంలో వివేకానందరెడ్డి నెల్లూరులో తిరగని సందుగొందులు లేవు. పట్టణంలో అనేక వీధులకు సిమెంటు రోడ్లతో సొగసు తెచ్చారు. కాలువల్లో పూడిక తీసివేతకు ప్రత్యేక పథకం రూపొందించాడు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పెద్దగా కలిసిరాక పోయినా తన వంతు లోపం లేకుండా పట్టణాభివృద్ధికి కృషి చేశారు. ఛైర్మన్‌గా విధి నిర్వహణలో లోపం రాకుండా చూసుకున్నాడు. దాని ఫలితమే, అసెంబ్లీ ఎన్నికల్లో స్పష్టంగా కనపడింది. తనలాగే నెల్లూరును కూడా "ట్రిమ్"గా తీర్చిదిద్దా లనుకున్నా, నిధుల కొరత, ప్రభుత్వ యంత్రాంగంలో వారసత్వంగా వస్తున్న జాడ్యం అడ్డంకిగా నిలిచాయి. వివేకానందరెడ్డి సహజంగానే కలల బేహారి. ఊహల గగన విహారి. తన ఆశయాలు, ఆశలకు అనుగుణంగా చింతారెడ్డిపాళెం డొంకలో రెండు కోట్లతో నిర్మిస్తున్న పిల్లల పార్క్ నిజంగా నెల్లూరుకు గర్వకారణమే. అది వివేకా పేరును చిరస్థాయిగా నిలబెడుతుంది.

వివేకానందరెడ్డి నిజంగా అదృష్ట వంతుడు. మున్సిపల్ ఛైర్మన్‌గా పదవీ కాలం ముగుస్తున్న దశలో, అసెంబ్లీకి ఎన్నిక కావడం విశేషం. మరో ఐదేళ్లపాటు నెల్లూరుకు సేవ చేసే మంచి అవకాశం. వివేకానందరెడ్డి నోటి మనిషయినా, మున్సిపాలిటీ తనది కాబట్టి రచ్చలు, రావిళ్లు లేకుండా చేసుకున్నాడు. విపక్ష ఎమ్మెల్యేగా ఇక అసెంబ్లీలో ఏం చేస్తాడో చూడాలి. బిర్యానిపై వెగటు పుట్టిందో ఏమో గానీ, ఇక నుంచి తాను విందులకు దూరమని ప్రకటించాడు. జంతు వధ కొంత మేరకైనా తగ్గినట్టే కదా! ఏది ఏమైనా మంచి ఆరోగ్య సూత్రం - బెస్టాఫ్ లక్ సార్!

## నెల్లూరు మునిసిపాలిటీ - రిజర్వ్‌డు అవుతుందా?

అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో అందరి దృష్టి స్థానిక సంస్థలపై పడింది. నెల్లూరు మునిసిపాలిటీ, జిల్లా పరిషత్ పదవులపై అధిక ఆసక్తి కన్పిస్తుంది. అన్ని పార్టీలలోనూ పదవుల కోసం ఆరాటపడే వారి సంఖ్య అమితంగా కన్పిస్తుంది.

కాని నెల్లూరు మునిసిపాలిటీ ఈసారి జనరల్ క్యాటగిరిలో కొనసాగే అవకాశాలు తక్కువ. నూతన స్థానిక సంస్థల చట్టం ప్రకారం ప్రతిసారీ, ప్రతి పోస్టుకూ రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్ అమలు చేయాలి. బీసి బీసి మహిళ, ఎస్సి, ఎస్టి, ఆ రెండు వర్గాల మహిళలు, బీసి మహిళ... ఇట్లా మారుతాయి రిజర్వేషన్లు. పంచాయతీల నుంచి జిల్లా పరిషత్ వరకు అదే పద్ధతి. ఏ పదవి దేనికి రిజర్వు అవుతుందో ఇప్పుడే చెప్పడం కష్టం. నెల్లూరు మునిసిపాలిటీ

తరువ 7వ పేజీలో


దసరా వస్త్ర సంబరాలు

వస్త్ర ప్రేమికులకు చందనవారు

అందిస్తున్న దసరా కానుక

చందన శారీ మందిర్

అందుకోండి అమ్మవారి ఆశీస్సులు - ఆనందించండి చందన వస్త్రాలతో
దసరా పండుగ సందర్భంగా చందనలో వేలాది రకాల చీరల మహోత్సవ్
ప్రతిరోజూ మీకు కనువిందు చేస్తోంది. పట్టు, ఫ్యాన్సీ, వర్క్‌శారీస్, సూటింగ్స్, షర్టింగ్స్,
చుడీదార్స్ మరెన్నో రకాలు అత్యంత తక్కువ ధరలకే

10%


చందనలో ఫ్యాన్సీ, సిల్క్ చీరలపై ఫెస్టివల్ ఆఫర్. ఈ అవకాశం కొద్ది రోజులే

చందన
శారీ మందిర్
లేడీస్ & జెంట్స్ క్లాత్ షోరూం
ట్రంక్‌రోడ్, నెల్లూరు.
PH: 323420

All Credit Cards Accepted



# ఆదాలకు విజయహారతి - అల్లూరుకు ఘనకీర్తి!



స్వచ్ఛమైన రాజకీయమే ధ్యేయంగా, నిష్కల్మష ప్రజాసేవే లక్ష్యంగా, సమస్యలతో నిరంతరం సమరమే నినాదంగా, అల్లూరు నియోజకవర్గ అభివృద్ధే విధానంగా, మన కోసం, మన ముందుకొచ్చిన

## శ్రీ ఆదాల ప్రభాకర రెడ్డిని

ఆదరించి, ఆశీర్వదించి, విజయాన్ని ప్రసాదించిన అల్లూరు నియోజకవర్గ ప్రజలందరికీ

## హృదయపూర్వక ధన్యవాదాలు

ప్రజాసేవలో పునీతం కాబోతున్న మన ప్రియతమ నేత,

## శ్రీ ఆదాలకు శుభాకాంక్షలు

ఆయన గెలుపు అల్లూరు అభివృద్ధికి చారిత్రాత్మక మలుపు కావాలని కోరుకుంటూ...



అభినందనలతో,

బీద రవిచంద్ర

# నెల్లూరు ప్రజలకు నా విన్నపం!

115 సంవత్సరాల చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా, జిల్లాలో 80 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయానుభవంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదురొడ్డిన ఏ.సి. సుబ్బారెడ్డి, ఆనం వెంకటరెడ్డి గార్లు చూపిన బాటలో ప్రజాదీవెనల నందుకుంటూ గత నాలుగున్నర సంవత్సరముల పాటు పార్టీలకతీతంగా అందరి సహకారంతో నెల్లూరు మునిసిపల్ ఛైర్మన్‌గా ప్రజా సమస్యల పరిష్కారంలో నా శాయశక్తులా చేసిన కృషికి గుర్తింపుగా నాకు నేడు రాష్ట్ర చట్టసభలో అర్హత కల్పించిన సింహపురి ప్రజలకు జీవితాంతం రుణపడి వుంటాను.


రాజకీయాల్లో ఆదర్శులైన ఏ.సి. సుబ్బారెడ్డిగారు పయనించిన బాటలో నాడు మునిసిపల్ ఛైర్మెన్‌గా నిరాడంబరంగా పదవీ బాధ్యతలు చేపట్టి, సింహపురి పట్టణాభివృద్ధికై 25 కోట్ల రూపాయల మున్సిపల్ నిధులు వెచ్చించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. సింహపురి ప్రజలకు చిరకాల స్వప్నమైన చిల్డ్రన్స్ పార్క్‌ను 2 కోట్ల రూపాయలతో అపురూపంగా రూపొందించి, నెల్లూరు ప్రజలకు కానుకగా అందించాను.

నెల్లూరులో అనేక ప్రజాసమస్యల పరిష్కారానికి చేస్తున్న ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తున్న దశలో నన్ను మీరు ఆశీర్వదించి శాసన సభ ఎన్నికల్లో విజయం చేకూర్చారు. రానున్న కాలంలో అసెంబ్లీలో మీ ప్రతినిధిగా, ప్రజాసమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషిచేస్తానని ప్రమాణం చేస్తూ,మీరిచ్చిన తీర్పును శిరసావహిస్తూ 23.10.99 తేది శనివారం మున్సిపల్ ఛైర్మన్ బాధ్యతల నుంచి విరమించుకుంటున్నాను. ఇక నుంచి ఎమ్మెల్యేగా మీ సేవలో తరించే విధంగా నన్నుఆశీర్వదించమని ప్రార్థిస్తున్నాను.

**ఏ.సి. సెంటర్ నుంచి 23.10.1999 శనివారం
ఉదయం 10 గంటలకు ప్రజల వెంట
మునిసిపల్ కార్యాలయమునకు చేరుకుని
ఛైర్మన్‌గా నా పదవీ బాధ్యతలు విరమిస్తున్నాను.**

ఇట్లు

మీ
వివేకా



Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, Ph: 327354. Offset Printing at Zamin Ryot Press, Nellore